# ఆహ్లాదకర కథల పోటీ!

రచన ఇంటింటిపత్రిక

## ప్రథమ బహుమతి : రు. 3,000/- :: ద్వితీయ బహుమతి : రు. 2,000/-

సినిమాలు కానీండి, సాహిత్యం కానీండి - అవి రెండు రకాలుగా చూసేవారిని, చదివే వారిని ప్రభావితం చేసి ఆకట్టుకుంటాయి. మనసును కలచివేసి ఆలోచింపజేసేవి కొన్నీ, మనసును చికాకుల నుండి తప్పించి ఆహ్లాదపరచేవి మరికొన్ని. ఈ రెండు రకాల్లోనూ నిష్ణాతులైన వారు అద్భుత ఫలితాలు సాధించి ప్రజాజీవనాన్ని ఉత్తేజపరిచారు. ఆహ్లాద పరిచే రచనలు చదివితే మనసు తేటబారుతుంది. తద్వారా కుటుంబంలోనూ, బైటి పరిచయస్థులతో మెలిగేటప్పుడూ ఆ తేటబారిన ఆహ్లాదకర మనసు ప్రవర్తించే విధానం సజావుగా ఉండి తోటివారి మెప్ప పొందేలా చేస్తుంది. తద్వారా సభ్య సమాజంలో నిర్మలమైన మనసుతో మనుగడ సాగించే వెసులుబాటు కలుగుతుంది. ఇది మంచి సమాజం రూపుదిద్దుకోవడానికి పరోక్షంగా దోహదపరడుతుంది. అందుకే - ఈ ఆహ్లాకర కథల పోటీ!

### <u>రచయిత / రచయిత్రులకు సూచనలు</u>

- కథాంశం ఏదైనా ఆహ్లాదకరంగా ఉండాలి. నీతులను గానీ, సందేశాలనుగానీ, క్లిష్టమైన విషయాలను గానీ చెప్పాలనుకున్నా అవి ఈ ఆహ్లాదకర చట్రంలో సజావుగా ఇమిడిపోవాలి.
- ఇంతకు ముందు ఎక్కడా ప్రచురితం కాని రచనల్ని మాత్రమే పోటీకి పంపాలి. హామీపత్రం తప్పనిసరి!
- కథలు వ్రాతప్రతిలో 10-12 పేజీలు ఉంటే ఉభయతారకం.
- ఇ-మెయిల్ ద్వారా పంపబడే సాఫ్ట్ కాపీ కథలు అంగీకరింపబడవు.
- తగినన్ని పోస్టలు స్టాంపులు అంటించిన స్వంత చిరునామా గల కవరు జత చేసిన వారికి మాత్రమే ప్రచురణకు స్వీకరింపబడని కథలను త్రిప్పి పంపడం జరుగుతుంది. అయినా జెరాక్స్ కాపీలు ఉంచుకోవడం మంచిది - పోస్టల్ మిస్సింగ్స్‌ను దృష్టిలో ఉంచుకుని.
- బహుమతులు పొందని కథల్లో కొన్ని సాధారణ ప్రచురణకు స్వీకరించబడతాయి. ఆ వివరాలు 'రచన'లో ప్రచురింపబడతాయి. వాటికి ప్రత్యేకంగా పారితోషికం అంటూ ఉండదు.
- న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదు
- కథకులు తమ చిరునామా; ఫోన్ నెం; ఇ-మెయిల్ వివరాలు స్పష్టంగా రాయాలి.
- పొట్టి పేర్లు, కలంపేర్లు ఉపయోగిస్తుంటారు కొందరు కథకులు. అంచేత చెక్కుల మీద రాయాల్సిన పేరు స్పష్టంగా తెలియజేయాలి.
- ఇంతకుముందు కొన్ని సందర్భాలలో కొందరు కథకులు ఫలితాల ప్రకటన తర్వాత తమ కథలను ప్రచురింపవద్దని కోరారు. ఇది సత్సంప్రదాయం కాదు. న్యాయనిర్ణేతల నిర్ణయాన్ని ఆమోదించ యిచ్ఛగించని వారు పోటీలలో పాల్గొనకుండా ఉంటే మంచిది!

**ఈ 'ఆహ్లాదకర కథల పోటీ'ని స్పాన్సర్ చేస్తున్న శ్రీ యండమూరి వీరేంద్రనాథ్‌గారు బహుమతి పొందిన కథకులకు చెక్కులు స్వయంగా పంపుతారు.**

## ముగింపు తేది : నవంబరు 15, 2008
## ఫలితాల ప్రకటన : జనవరి, 2009

రచనలు పంపవలసిన చిరునామా :

'రచన' ఇంటింటి పత్రిక; 1-9-286/2/పి. విద్యానగర్, హైదరాబాద్ - 500 044.

# తెలుగు కథ శతవార్షికోత్సవాలు

## ఫిబ్రవరి, 2009 :: హైదరాబాదు

ఫిబ్రవరి, 1909లో ప్రచురించబడిన మహాకవి గురజాడ అప్పారావుగారి "దిద్దుబాటు", "మీ పేరేమిటి?" అనే రెండు కథలు తెలుగు సాహిత్య చరిత్రలో మామూలు మనుషులు మాట్లాడుకునే వ్యావహారిక భాషలో వెలువడిన మొట్టమొదటి తెలుగు కథలు అని విజ్ఞులూ, చరిత్రకారులూ నిర్ధారించారని అందరికీ తెలిసినదే. తెలుగు కథకి వందేళ్ళు నిండబోతున్న రాబోయే ఫిబ్రవరి, 2009 నెలలో మన **తెలుగు కథ శతవార్షికోత్సవాలు** సముచిత స్థాయిలో నిర్వహించాలని **వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా** (హ్యూస్టన్ మరియు హైదరాబాదు) వారు తలపెట్టారు. "మహాకవి" గురజాడ అప్పారావుగారి దివ్యస్మృతికి అంకితం ఇవ్వబడుతున్న ఈ శతవార్షికోత్సవాలలో ఈ క్రింది అంశాలు ప్రధానంగా ఉంటాయి అని వంగూరి ఫౌండేషన్ అధ్యక్షులు వంగూరి చిట్టెన్ రాజు (హ్యూస్టన్, టెక్సస్) తెలిపారు :

- కనీసం వంద మాత్రమ తెలుగు కథా సంకలనాలు/సంపుటాలు ఈ శతవార్షికోత్సవాల వేదిక మీద ఆవిష్కరించడం. ఇతర భాషలనుంచి తెలుగులోకి అనువదించబడిన కథలు, ఇతర భాషలలోకి అనువదించబడిన తెలుగు కథల సంకలనాలు/సంపుటాలు కూడా ఆమోదయోగ్యాలే!
- ఆయా రచయితలకి తమ గొంతుకలో తాము రచించిన ఒక కథ తగిన కాలపరిమితిలో వినిపించే అవకాశం కలిగించడం.
- ఈ నాటి తెలుగు కథ స్వర్ణయుగాన్ని ఆవిష్కరించిన అత్యుత్తమ కథారచయితలని, ప్రచురణకర్తలనీ, ఇతర ప్రోత్సాహకులనీ గౌరవించడం.
- గత వంద సంవత్సరాల తెలుగు కథ తీరుతెన్నులు శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించే చర్చావేదిక.
- మన తెలుగు కథ భవిష్యత్తుపై ఈ తరం కథకుల అభిప్రాయాలు, ప్రపంచీకరణ ప్రభావాలపై చర్చా వేదిక.

ఈ **తెలుగు కథ శతవార్షికోత్సవాలలో** పాల్గొనదల్చుకున్న వారందరూ ముందుగానే నమోదు చేసుకోవలసి ఉంటుంది. రిజిస్ట్రేషన్ వివరాలు, స్థానిక నిర్వాహకుల వివరాలు త్వరలోనే ప్రకటించబడతాయి. హైదరాబాదులో రెండు రోజుల పాటు జరిగే ఈ శతవార్షికోత్సవాలలో తమ సరికొత్త సంకలనాలు/సంపుటాలు ఆవిష్కరించి, తెలుగు కథారచయితలలో తమ స్థానాన్ని సుస్థిరం చేసుకోదల్చిన్న రచయితలు, ఈ ప్రతిష్ఠాత్మక శతవార్షికోత్సవాలలో పాల్గొనదల్చుకున్న తెలుగు భాషా, సాహిత్యాభిమానులూ, తెలుగు సాహిత్యానికి గర్వకారణమైన ఈ శతవార్షికోత్సవాలను తగిన స్థాయిలో ఆర్థికంగా సమర్థించి తమ భాషాభిమానాన్ని చాటిచెప్పి, వ్యాపారాభివృద్ధిని కూడా కోరుకునే స్పాన్సర్లనీ, మన తెలుగు భాషకి ప్రపంచస్థాయిలో గుర్తింపు కోసం మేము చేస్తున్న ప్రయత్నాలకు చేదోడు, వాదోడుగా సహాయం చెయ్యదల్చుకున్న శ్రేయోభిలాషులందరినీ vangurifoundation@yahoo.com ద్వారా సంప్రదించమని నిర్వాహకులు కోరుతున్నారు. రచయితల కథాసంకలనాల ప్రచురణలో కానీ, ఖర్చులలో కానీ, వంగూరి ఫౌండేషన్ వారికి ఎటువంటి ప్రమేయమూ లేదనియూ, ఆవిష్కరణకి ఆమోదించే అన్ని విషయాల లోనూ సర్వహక్కులూ వంగూరి ఫౌండేషన్ వారివే అనీ, ఇందులో ఉత్తర ప్రత్యుత్తరాలకి ఏ విధమైన అవకాశం లేదనీ ఫౌండేషన్ నిర్వాహకులు స్పష్టం చేస్తున్నారు.

సంపుటి : 8
సంచిక : 7
అక్టోబరు : 2008

ఇంటింటిపత్రిక

191

పేజీలు : 100
వెల : రూ. 20/-

ముఖచిత్రం : దివ్య దీపావళి చిత్రకారుడు : బాలి



చిరునామా:1-9-286/2/P, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500 044. ఫోన్: (ఆ): 2707 1500 (ఇ): 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com www.rachana.net*



సంపాదకీయం..... 5


## కథలు


చిత్రనళినీయం - యద్దనపూడి సులోచనారాణి 23
కథాపీఠం కథ :: రోగం - విహారి 35
ఉప్పెనకు వంతెన లేని! - ఆత్మకూరు భారతి 41
అనగనగా ఒక మంచి కథ :: కొత్త పద్ధతి - అందే గోపాలకృష్ణమూర్తి 44
కథాపీఠం కథ :: ఆదినారాయణ - మరువాడ రాజేశ్వరరావు 54
గాలివాన - ఎమ్మెస్వీ గంగరాజు 59
కథాప్రహేళిక కథ :: అంతరంగం - పి.ఎస్. నారాయణ 62
డావించీ కోడ్ - బి. శశి 69
బంధం - వై. ఉషాకిరణ్ 72
మాంగల్యానికి మరో అర్థం- శింగిసెట్టి సంజీవరావు 75
నాకు రెండూ కావాలి- గుండు సుబ్రహ్మణ్య దీక్షితులు 82


## ప్రత్యేక రచనలు


మన పురాణం (లేక) చేప కథ - డి. విద్యేశ్వరి 67


## శీర్షికలు


ఉత్తర రచన 6
పజిలింగ్ పజిల్ :: నిర్వహణ : డా॥ ఎన్. సురేంద్ర 8
మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం 85
సాహితీ వైద్యం - వసుంధర 86


## సీరియల్ రచనలు


మెలికల మరులు - ఎలక్ట్రాన్ 12
రాణీగారి కథలు - సలీం 78
అమెరికామెడీ కబుర్లు - వంగూరి చిట్టెన్ రాజు 95


## అక్కడక్కడక్కడా


కార్టూన్లు


వచ్చే సంచికలో....

**యద్దనపూడి సులోచనారాణి మలి కథ :: రాధ పడిన బాధ**

**ఎన్. అనూరాధ, గోగినేని మణిగార్ల కథలు**

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**

పి.ఆర్. మార్కెటింగ్
1-2-559/సి, మొదటి అంతస్థు,
నల్లకుంట, హైదరాబాద్-44
ఫోన్: 040 -27612041

**సంపాదకుడు**
వై. వి. యస్. ఆర్. యస్. తల్పశాయి

**అసోసియేట్ ఎడిటర్**
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

**తొ**లి కాన్పు, తొలి బిడ్డ, తొలి సంపాదన లాగే తొలి కథ కథకులకు అపురూపం. ఇందులో చిన్న తిరకాసు లేకపోలేదు – కొందరు కథకులు ప్రసిద్ధులైన తర్వాత తమ తొలి కథని గుర్తుంచుకోవడానికీ, ఇతరులు గుర్తు చేయడాన్నీ ఇష్టపడరు. కొందరు వాటిని తిరగ రాస్తారు. కారణం ప్రత్యేకించి ఉదహరించాల్సిన పని లేదు గదా! కానీ అధిక సంఖ్యాక కథకులు ఇష్టపడ్తారు. తమ తొలి కథ దాచుకోలేకపోయిన వారు దాన్ని చేజిక్కించుకోవడానికి ఎంతగానో తాపత్రయపడడం తెలుసును. అలాంటి కోరికను కొన్ని సందర్భాలలో తీర్చగలిగినందుకు ఆనందిస్తున్నాం. ఇప్పుడు అలాంటి వారికి 'కథానిలయం' కూడా సహాయపడగల స్థితిలో ఉంది. ముదావహం!

కొందరు కథకులు తమ కథాసంపుటులు వెలికితెచ్చే సమయంలో చిన్ననాటి కథలను తప్పనిసరిగా చేర్చడమూ, చేర్చకపోవడమూ జరుగుతూ వస్తోంది. అలా తొలినాటి కథలను పరిహరించకుండా ఉంటే ఆ కథకుని ఎదుగుదల పాఠకులకు స్పష్టంగా వగతమవుతుంది. ఇవన్నీ వ్యక్తిగత ఇష్టాయిష్టాలను బట్టి ఉంటుంది.

ఈ సంచికలో ప్రచురితమైన 'కొత్త పద్ధతి' రచయిత అందే గోపాలకృష్ణమూర్తి పదకొండేళ్ళ ప్రాయంలో 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక'లోనే 'కందకు లేని దురద' అనే పిల్లల జానపద కథ వ్రాసేరు. ఒకరకంగా 'కొత్తపద్ధతి' తొలి కథ – మరోరకంగా కాదు.

శ్రీమతి యద్దనపూడి సులోచనారాణిగారు తెలియని తెలుగు పాఠకులు ఉండరన్నది అతిశయోక్తి కాదు. తొలినాళ్ళలో చాలా కథలు వ్రాసినా వారు సుప్రసిద్ధ నవలా రచయిత్రిగానే అనంత ప్రఖ్యాతి పొందేరు. వారి కథలను మళ్ళీ ఈనాటి పాఠకులకు అందించాలన్న సంకల్పంతో మొదటగా 'చిత్రనళినీయం' కథను ఈ సంచికలో ప్రచురిస్తున్నాము. తమ కథలను పునఃప్రచురించడానికి అంగీకరించిన యద్దనపూడి సులోచనారాణి గారికి కృతజ్ఞతలు! నవలా రచయిత్రికి బీజాలు ఈ కథల్లో ఉండడం మనం గమనించవచ్చును. ఈ కథలను నేటి పాఠకులు ఆస్వాదించి ఆనందిచగలరన్నది మా నమ్మిక!

191

**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# ఉత్తర రచన



సీరియల్స్ ప్రచురించే పద్ధతి - మీరు ప్రచురించు సీరియల్స్ క్రితం జరిగిన కథను ప్రచురించుటలేదు. అందువలన అవి చదివిన ఏమి అర్థం కావటల్లేదు. అందుచేత సీరియల్స్ చదవటం లేదు. ఒక కథను సాగం చదివి రెండు రోజుల తర్వాత చదివితేనే దానికి జ్ఞాపకం ఉండదు. అటువంటిది నెల రోజుల తర్వాత సీరియల్ చదివితే ఏం జ్ఞాపకం ఉంటుంది? నా సలహా ఏమిటంటే మీరు సీరియల్స్ ప్రచురించుట మానివేయ వలయును లేదా వేరే మార్గం ఆలోచించ వలెను అని ప్రార్థించుచున్నాను.

- ఆర్. కామేశ్వరరావు (పోరంకి)

*(ఆ నవలలు పూర్తయింతర్వాత ఒకేసారి చదువుకుంటం అనేది మార్గాంతరం- సం॥)*

మీ పత్రిక చేతికి రాకపూర్వం కీ.శే. చక్రపాణి గారిపై ఒక వ్యాసాన్ని ప్రచురించి నందులకు ఒక పత్రికకు కృతజ్ఞతలు తెలుపుతూ వారొక ప్రత్యేక సంచికకే అర్హులు అని వ్రాశారు. ఈ నెల 'రచన'లో వారిపై మూడు మంచి వ్యాసాలు రావడం, ఈ సంచికను వారికే అంకితం- చేయడం ఈ విధంగా ఒక సాహిత్య పత్రిక సంపాదకులుగా మీరు మీ బాధ్యతను ఇంత చక్కగా నిర్వర్తించడం నాకెంతో సంతోషాన్ని కలిగించింది. మీకు మరీ, మరీ, మరీ నా కృతజ్ఞతలు.

- కణుగుల వేంకటరావు (శ్రీకాకుళం)

ఆగస్టు 'రచన' చక్రపాణిగారి శతజయంతి విశేషాలతో బాటు చందమామ ప్రారంభ సంచిక ముఖచిత్రం, 'విచిత్ర కవలలు' నవల ముఖ చిత్రం ప్రచురించి 'రచన' ప్రత్యేకతను మరోసారి తెలియజేశారు. నా దగ్గరున్న 'విచిత్ర కవలలు' నవల ముఖచిత్రం చినిగిపోయింది. మీరు ప్రచురించిన ముఖచిత్రం వాడుకున్నాను.

- యం.వి. అప్పారావు (రాజమండ్రి)

నిలువెత్తు కళామూర్తికి శతజయంతి సందర్భంగా 'రచన'ను అంకితమివ్వడం అత్యంత ఆనందాన్ని కలిగించింది. ఆ మహనీయుడి అనువాదాలు చదవడం, సినిమాలు చూడడం ద్వారా కొంతమేర సంస్కారాలు పెంచుకున్న మనుషులలో నేనూ ఒకడిని. చదవడం బాగా నేర్చుకున్నది "చందమామ"తోటే కద? "రామాయణం" తొలుత చదివిందీ అందులోనే కద? నేను పుట్టడానికి 15 సంవత్సరాల క్రితమే వారు మా వూరికి నాలుగు మైళ్ళ అవతలున్న శానిటోరియంలో కొద్ది నెలలున్నారని ఆరోగ్యవరంలో కొందరు పెద్దలు చెప్పగా విన్నాను. నేను పధ్నాలుగు సంవత్సరాల వయసులో ఉన్నప్పుడే వడ్డాది పాపయ్యగారి ముఖచిత్రంతో, వారివే మరిన్ని వర్ణచిత్రాలతో వెలువడ్డ "యువ" ప్రత్యేక సంచికలో భానుమతీ రామకృష్ణగారి 'రంభాచక్రపాణీయం' చదివి పడి పడీ నవ్వాను. 'అగ్గిపుల్లెలిగించకపోతే సిగరెట్టు కాల్చినట్టుండదు!' లాంటి చక్రపాణిగారి మాటలతో భానుమతి గారు వ్రాసిన కథలన్నీ కళ్ళ ముందు కదిలాయి. వారి మీద ప్రచురితమైన రచనలన్నీ 'రచన'కు నిండుదనం చేర్చాయి. హృదయపూర్వక కృతజ్ఞతలతో...

- టి.ఎస్.ఎ. కృష్ణమూర్తి (మదనపల్లె)

కార్టూనిస్టులకు ఎంతో ప్రాముఖ్యతను అందిస్తున్న 'రచన' పత్రికలో జులై 2008 సంచికనందు పేజి నం. 54లోని నా కార్టూన్ చూసి స్పందించిన శ్రీ కళాధర్‌గారికి కృతజ్ఞతలు. నా కార్టూన్‌కి వారు పంపిన 100 రూపాయల పారితోషికం అమృతతుల్యం! ఇటువంటి అవకాశాన్ని కల్పించిన ఎడిటర్ గారికి మా కార్టూనిస్టులందరి తరఫున కృతజ్ఞతలు.

- అర్జున్ (న్యూ పాల్వంచ)

జూన్ 2008 సంచికలోని 'మనసు' కథలో ఒక విపరీతం కనిపించింది. సరిగ్గా 30 సంవత్సరాల క్రితం పంకజం, మధుసూదనం ప్రేమించుకున్నారు... కాని పెద్దలు ఒప్పుకోలేదు. పంకజానికి ఇప్పుడు 70 సంవత్సరాలు. మధుసూదనానికి 78 సంవత్సరాలు. అంటే 30 సంవత్సరాల నాడు ఆవిడ వయస్సు 40 సంవత్సరాలు కాగా అతడి వయస్సు 48 సంవత్సరాలు! మరి ఆవిడ ఆ వయస్సులో (బలరామదాసుని) పెళ్ళిచేసుకోవడం, ముగ్గురు పిల్లలను కనటం నిజంగా విచిత్రమే!

- రామను (హైదరాబాద్)

(అవున్నిజమేస్మండీ?!! - సం॥)

ఆంధ్రుల పత్రిక అంతర్జాతీయ పత్రికగా కొనియాడబడుతున్న 'రచన' జులై సంచిక ప్రధానంగా కథల, కార్టూన్ల సమాహారంగా మమ్మాకర్షింపజేసింది. ప్రభుత్వ, ప్రయివేటు వ్యాపార ప్రకటనలు లేని ఒక (సాహిత్య) పత్రిక 'రచన' మాత్రమే అంటే అతిశయోక్తి కాదు. రచనలకు తగ్గట్టు బాలి, కరుణాకర్‌ల చిత్రాలు సజీవతను ఉట్టిపడేలా రూపుదిద్దుకుంటున్నాయి. కథలన్నీ కూడా చక్కగా ఉంటూ, జీవితాల్ని చదువుతున్నామనేంత..... కదిలించే కథనాలతో... చదివే అలవాటును పెంపొందింపచేసే విధంగా స్ఫూర్తిని, అందించడం గమనార్హం. ప్రత్యేకంగా సాహిత్యాభిమానుల సందేహాల నివృత్తికై, 'సాహితీ వైద్యాన్ని' ఏర్పాటు చేయడం అభినందనీయం! పంద్రాగస్టు సందర్భానుసారం రాబోయే 'రచన' కోసం ఆతృతతో ఎదురు చూస్తూ...

- నేమాన సుభాష్‌చంద్ర బోస్ (శ్రీకాకుళం)

## నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!

*శ్రీ జనార్దన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. ఇటీవలే 'గుడి' నవలను, నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనగనగా ఒక మంచి కథ; అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్ధ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. సెప్టెంబరు, 2008 'రచన'లో ప్రచురింపబడిన* **– సృష్టిలో తీయనిది : శారద ; మా తెలుగు తల్లికి సెల్ పూదండ : వసుంధర** *కథలను ఈ బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకు అభినందనలు!*

*బహుమతి ప్రదాత అందజేసిన చెక్కులను కథారచయితలకు పంపడం జరిగింది.* – సంపాదకుడు

# రచయిత్రి తొలి కథ



# చిత్ర నళినీయం

**యద్దనపూడి సులోచనారాణి

(చిత్రకారుడు : దశిక రామలింగేశ్వరరావు : 1957)

అప్పుడే వేసవి కాలం వచ్చేసింది. వెచ్చని వడగాడ్పు ఈ చెవిలోంచి ఆ చెవిలోకి కొడుతోంది. పది గంటలు దాటితే జనం వీధుల్లోకి రావటానికి జడుస్తున్నారు. కలవారి యిళ్ళకి వట్టివేళ్ళ తడికలు బిగింపబడ్డాయి. లేనివారు విసనకర్రలు, కుండల్లో చల్లని నీళ్లు దగ్గర పెట్టుకుని కూర్చుంటున్నారు. ఎంత వేసంకాలమైనా, వడగళ్ళ వానైనా ఆ వూరి రాజగోపాలస్వామి దేవాలయంలో రెండు గంటలయేసరికి వూళ్లో ఆడవాళ్ళందరూ చేరవలసిందే. గుళ్ళో వున్న గన్నేరు, రావిచెట్లు యెండ వేడిమిని తగలనీయకుండా చల్లదనాన్ని ప్రసాదిస్తూ వుంటాయి. కొంతమంది శాస్త్రుల్లుగారి పురాణం కోసం వస్తే, మరికొంతమంది గుళ్లో గల చల్లదనానికి, లోకాభిరామాయణానికి జేరుతూ ఉంటారు. మొత్తం వూళ్లో ఆడవాళ్ళందరూ అక్కడికి జేరి సాయంత్రం నాలుగ్గంటల వరకూ అక్కడ కూర్చుంటారు.


ఆ వూరిలోకి కాస్త వున్నవాడు, దయాధర్మము, పాపపుణ్యాల భీతిగలవాడు నారాయణరావుగారు. వారి తాత ముత్తాత లెవరో ఈ దేవాలయాన్ని కట్టించారు. అందుకనే ఆయనకు, ఆయన తల్లికి, ఆయన భార్యకు (ఒక్క కూతురు నళినికి తప్ప) ఆ యింట్లో అందరికీ నౌకర్లు చాకర్లుతో సహా ఆ గుడి అన్నా, ఆ గుళ్ళో పురాణాల శాస్త్రుల్లుగారు, పూజారి అన్నా అపరిమితమైన గౌరవమూ, భక్తీనూ. ఆ రాజగోపాలస్వామి దయవల్లనే తామింత వరకూ యే కష్టమూ లేకుండా బ్రతుకుతున్నామని అనుకుంటూ వుంటారు.

ఇంటరు వరకు మెద్రాస్‌లో చదివిన నళినికి మాత్రం యివన్నీ ఒళ్ళు మంట. నారాయణరావుగారు నళినిని ఇంకా యే బి.ఏ. వరకో, ఎమ్.ఏ. వరకో చదివించే వారేగాని ఆయన తల్లి, "ఇప్పటికే అది తెలివి మీరిపోయింది. ఓ దేముడూ లేదూ, దెయ్యమూ లేదు. ఇంక చాల్లే యింటికి తీసుకురా, ఈడొచ్చిన పిల్లని మన వూరు పేరుగాకుండా యెక్కడో వుంచుతానంటావేం. చాలు చాల్లే, రేపేదయినా అవుతే యేద్చేందుకా?" అని కొడుకుని మందలించి నళిని చదువుకి ఫుల్‌స్టాప్ పెట్టించింది.

ఆ యింట్లో బామ్మ ప్రభావం యెంతో తెలిసిన నళిని తండ్రి, "చదువుకున్నది చాల్లే అమ్మా!'' అంటే మరేం మాట్లాడలేక పోయింది. కాలేజి చదువుకి స్వస్తి చెప్పబడినా నిస్పృహ చెందలేదు. తండ్రి సహాయంతో ఇతర రంగాల్లో కృషి చేయసాగింది. ఇది వరకు పత్రిక ముఖం చూడని నళిని రోజూ పత్రిక చూస్తూ ప్రపంచ వార్తలు తెలుసుకోసాగింది. మూలపడిన వీణ తీసి శ్రుతులు సరిచేసింది. ఆ మధ్య బద్ధకంవల్ల మానేసిన డాన్స్ తిరిగి క్రమబద్ధంగా అభ్యసించటం మొదలు పెట్టింది. నళిని పుణ్యమా అని ఆ వూళ్ళో మొట్టమొదటగా నారాయణరావుగారు రేడియో కొన్నారు.

ఒకరోజు తండ్రి మద్రాసు వెళ్తుంటే తనుగూడా వెళ్ళి ఒక బండెడు పుస్తకాలు, కొత్తరకం కుర్చీలు, కొన్ని కర్టెన్‌లు, క్యారం బోర్డు, బాడ్‌మింటన్ ఆడటానికి నెట్టు, బాట్సు మొత్తానికి ఒక నాలుగయిదు వందలు వదిలించి ఇంటికి ఒక స్పెషల్ బస్ చేయించుకుని ఆ సామానంతా వేసుకొచ్చింది. అప్పుడే పూజ ముగించుకుని బయటకు రాబోతున్న నళిని బామ్మ ఈ చిత్రమంతా చూస్తూ నోట మాట రాక అలాగే నిలబడిపోయింది. అత్తగారు అలాగే వచ్చి నిలబడిపోవటం చూసి నళిని తల్లి బయటకు వచ్చి తనూ అత్తగారి సరసన నిలబడి చిత్రం చూడసాగింది. నౌకర్లు సంతోషంగా, ఆశ్చర్యంగా అతి పదిలంతో ముట్టుకుంటే మాసిపోతాయన్నట్లుగా ఒక్కొక్క సామానే లోపలికి పట్టుకొస్తుంటే కళ్ళప్పగించి చూడటం తప్ప అత్తాకోడళ్లిద్దరూ ఏమీ చెయ్యలేక పోయారు. ఆనాటితో నళినిని వంచటమనేది శుష్క ప్రయాస అని

(మిగతా భాగం పత్రికలో చదవండి)




# రోగం

ఆర్థిక అంటువ్యాధి ఐతే బలయ్యేవి అనుబంధాలు

- వసుంధర

రాత్రి పది దాటింది.

సుమిత్రా సుధాకర్ వాళ్ళ గదిలో సూట్ కేసులు సర్దుకుంటున్నారు.

ఇవ్వాళ వాళ్ళ అమెరికా ప్రయాణం.

హాల్లో వో పక్కగా వున్న మంచం మీద పడుకుని వున్నాడు నారాయణ. నైరాశ్యంగా సీలింగ్ కేసి చూస్తున్నాడు. ఉండుండి ఓసారి 'హే రామ్' అంటూ గట్టిగా ఊపిరి తీసుకుంటున్నాడు. వణికే వేళ్లతో మంచం అంచు మీద చెయ్యి ఆనించి ఆపసోపాలు పడుతూ ఉండటం ఈమధ్య అలవాటయింది. ఇప్పుడూ అదే భంగిమలో, అదే చర్యలో ఉన్నాడు. ఆయన కళ్లల్లో దుఃఖపు చినుకులు. ఏ క్షణాన్నయినా వర్షించేటట్లు నిలిచి ఉన్నై. ఆయన మనస్సు మూలుగుతోంది. పెదవులు కదులుతున్నాయి. 'వచ్చారు, వెళ్తున్నారు' అనుకుంది ఆయన మనసు. మాటలు పైకి రాలేదు.

అదే హాల్లో ముఖద్వారం పక్కగా స్టూలు మీద గోడ కానుకుని కూర్చుని ఉన్నాడు వెంకటేశ్వర్లు. నారాయణ తమ్ముడు.

వంటమనిషి సుభద్రమ్మ వంటింటి గుమ్మం పక్కగా నడుం వాల్చింది.

సుధాకర్ హాల్లో కొచ్చాడు. అతని వెనగ్గా భార్య సుమిత్ర వచ్చింది. నారాయణ ఎదురుగా ఉన్న సోఫాలో కూర్చున్నాడు.

హాలు నిశ్శబ్దంగా వుంది. వాతావరణం మూఢంగా వుంది. మనుషులు మౌనంగా ఉన్నారు. గాలి కూడా స్తంభించింది. సుధాకర్ లేచి వెళ్లి కిటికీ తెరిచాడు. దక్షిణపు గాలి వీస్తుంది. వచ్చి సోఫాలో కూర్చున్నాడు.

నిముషాలు గడుస్తున్నై.

సుధాకర్‌నీ, సుమిత్రనీ ఉద్దేశించి మొదలెట్టాడు వెంకటేశ్వర్లు.

"మీ మానాన మీరిట్టా వెళ్లిపోతా ఎట్టాగురా? కొడుకూ, కోడలూ అన్న బాధ్యతని ఫీల్ కాకుండా, ఆయన్నలా మంచంలో వదిలేసిపోతే, ఎవరికి పడుతుందీ లంపటమంతా?"

భార్యా భర్తలు మొహమొహాలు చూసుకున్నారు. వకీలుగా ప్రాక్టీసు చేసి మానేశాడు వెంకటేశ్వర్లు. ఆయనతో తలపడటం కష్టం.

"చూశారుగా ఆయన పరిస్థితి. మనం కదిలిస్తే కదులుతాయి అవయవాలు. ఎక్కడ పెడితే అక్కడుంటాయి. కాలకృత్యాలన్నీ ఆ మంచంలోనే. అన్నం కలిపి ముద్ద నోట్లో పెట్టాలి. ద్రవం ఏదైనా పట్టుకుని గొంతులో పొయ్యాలి. మీరూ మాట్లాడారు గదా డాక్టరుతో. మాట కూడా సరిగా రావటం లేదు. ఈ వారంలో పరిస్థితి ఇంకా దిగజారింది. ఒక మగమనిషి ఆయన్ని అంటిపెట్టుకుని ఉండాల్సిందే. ఇంటి పనికీ, వంట పనికీ, ఒక ఆడమనిషి ఎటూ తప్పదు."

తల వంచుకుని బాబాయి చెప్పేది వింటున్న సుధాకర్ తలెత్తి తండ్రి కేసి చూశాడు. ఆయన అప్పటికెప్పుడో మూగగా రోదిస్తున్నట్టున్నాడు – తలగడ కన్నీటితో తడిసి వుంది. సుమిత్రా చూసింది.

సుధాకర్ లేచి తండ్రి మంచం దాకా నడిచి, ఆయన టవల్ తీసి కళ్లు తుడిచాడు. నారాయణకి దుఃఖం ఆగలేదు. కన్నీరు జల జల రాలింది. సుధాకర్ గుండె బరువెక్కింది. మంచం పట్టె మీద కూర్చున్నాడు.

వెంకటేశ్వర్లు తన మాటలు కొనసాగించాడు.

"ఆ సుభద్రవ్మోవో కూతురింటికి విజయవాడ పోవాలని చెప్పుల్లో కాళ్లు పెట్టుక్కూచుంది. బలవంతాన ఈ పది రోజులూ ఉంచాను. చూశారుగా – ఆ మల్లేశమేమో మీరొచ్చిన మర్నాడేగా 'నావల్ల కాద'ని వెళ్లిపోయాడు. నేనుగా ఆయన్ని ఎంతని మేనేజ్ చేయగలను? ఆయన డెబ్భై నాలుగు, నేను డెబ్భై. చెప్పుకునేది కాదు – నా అవస్థ. మా పిల్లలూ, మీ పిన్నీ మాట్లాడే మాటలకి చచ్చే చావుగా వుంది నాకు. మనసు మనసులో ఉండదు. పగలూ రేయీ అన్నయ్య ఆలోచనే. ఈ బస్సుల్లో పడి తిరగ్గలనా? తెల్లవారితే ఏమిటి పరిస్థితి?





(మిగతా భాగం పత్రికలో చదవండి)

# కొత్త పద్ధతి

అందే గోపాల కృష్ణం

చిత్రకారుడు :
బాపు
(1961)



హీరోయిన్ వెనకాల పడి కాబోయే మావగారితో తన్నులు తినేంత పనిచేసి ఎలాగో ఆమె పరిచయం సంపాదించుకున్నాడు ఒక హీరో.

కార్ల రిపేరింగ్ కంపెనీ పెట్టి హీరోయిన్ స్నేహం పొందాడు మరొక హీరో.

ఇలాగే ఎన్నో రకాలైన అమ్మాయిలూ, అబ్బాయిలూ ఒకళ్ళతో ఒకళ్ళు 'ఫ్రెండ్ షిప్' చేసుకున్నారు. అయితే...

ఆనంద్ అనేదేమిటంటే, వాళ్ళందరికీ డైరక్టర్ అనేవాడొకడున్నాడు కాబట్టి, వాళ్ళ స్నేహం పరిపక్వం చెంది, ప్రేమ దాకా వచ్చే పరిస్థితుల్ని కల్పించి చివరికి హీరో చేత హీరోయిన్‌కి ముడి వేయించేస్తాడు మరి... తన పరిస్థితి? తన ప్రేమ విషయంలో అటువంటి డైరక్టరులాంటివాడు లేడేమో అన్న బాధ కల్గింది ఆనంద్‌కి. దాంతో ఆలోచించటం ప్రారంభించాడు... ఇంకా ఆలోచిస్తున్నాడు...! ఎందుకంటారేమో, ఆనంద్ అనే ఓ అయిదడుగుల ఎనిమిదంగుళాల అబ్బాయికి, ఓ అయిదడుగుల నాలుగంగుళాల రెండు జడల అమ్మాయి మీద మనసైంది.

అంతే! మూడు రోజులు ఏకధాటిగా భోజనం మానేసి జుట్టు రేపేసుకుని సిగరెట్లు కాల్చేశాడు!! 'ఏ సినిమాలో ఐడియా అనుసరించి ఆ అమ్మాయితో ఫ్రెండ్‌షిప్ చేద్దామా' అనే ఆలోచనలో పడ్డాడు.

ప్చ్! ఏ ఐడియా కూడా బాగాలేదు....

సినిమాలో గనుక ఏ అమ్మాయి వెనకనైనా పడితే ఆ అమ్మాయి, అంటే హీరోయిన్, 'ఓహో, మన వెనకాల పడినవాడు ఫలానా గదా, మనం సినిమాలో ఏక్ట్ చేస్తున్నాం గదా'.... అనుకుని ముందు కోపం నటించి, తర్వాత లవ్ చేసేస్తుంది. కానీ... మరి మన రాజమండ్రి సైడు అమ్మా యిలో...? సినిమాలోలాగా అలా వెనకాలపడితే, 'ఛీ....సిగ్గు లేదూ...?' అని, 'ఛీ' కొడ్తారు. ఇంక మరి మనమేం చెయ్యాలి చెప్పండి?

అందుకని ఆనంద్ తన మిత్రబృందాన్నంతటినీ సమావేశపరిచాడు దానవాయి పేట గాంధి పార్కులో.

మిత్రబృందంలో ఏకధాటిగా ఆదివారం ప్రొద్దుటి రేడియోలా మాట్లాడే వాళ్ళల్లో మొదటి స్థానం వహించేటందుకు సరిగ్గా సరిపోయేవాడు ఖాన్. పేరుకి సాయిబ్బేగాని ఉర్దూ అంటే అర్థం తెలియని వట్టి అమాయకుడు.

రెండో వాడంటారా... పేరు నరసింహం. 'సింహం' అంటారందరూ.

మూడవ వాడు శర్మ. పొడుగు ఆరడుగుల చిల్లరుంటుందేమో! స్వంత వూరు బాదంపూడి. అందుకని ఆయన బిరుదు 'మేడిన్ బాదంపూడి'. అవసరమొస్తే తప్ప అతిగా మాట్లాడడు.

ఇక చిట్టచివరి వాడు ప్రభాకరం. అమ్మాయిల ఎడ్రసులూ, ఇళ్ళ పాత, క్రొత్త నెంబర్లూ ఒకటో ఎక్కం మాదిరి గడగడా అప్పజెప్పేవాళ్ళల్లో మొట్టమొదటివాడు. అసలే తెలుగు మొయిన్ కుర్రాడేమో, అమ్మాయిల్ని చూసేసరికి ఆశుకవిత్వం మొదలెడ్తాడు సాధారణంగా!

ఆనంద్ వ్యక్తిగత కుటుంబ విషయాలంటారా. వాళ్ళమ్మకీ, నాన్నకీ మొదటి కొడుకూ చివరి కొడుకూ కూడా ఆనందే! ఆర్థిక పరిస్థితి అంటారా – ఓ పాతిక మందికి పైగా అమ్మాయిల చేత సరిక్రొత్త రూపాయి నోట్ల మీద సంతకాలు పెట్టించి అట్టేపెట్టగల తాహతుంది. అందుకే మిత్ర బృందమంతా ఆనంద్ మాటకు ఎదురు చెప్పరంటానికి ఇవే కారణాలు అనుకుంటం – పొరబాటు గాదు.

'ఏంరా ఆనందూ...అలా నీరసించి పోయావే...' మొదలు పెట్టేడు ఖాన్.

"ఏముందీ కనబడ్డ ప్రతీ రెండు జళ్ళమ్మాయీ వీడి ఫేవరెట్టే ఆయె! ఇంతకీ ఇప్పుడెవరి మీదకి పోయిందిరా దృష్టి?' అడిగాడు 'సింహం.'

'ఊ..... చెప్పరా... మళ్ళీ పెద్ద మొహవాటం!..' సాగదీస్తూ అన్నాడు ప్రభాకరం.

'అదేరా... లక్ష్మి' అపేడు ఆనంద్.

'ఏ లక్ష్మిరా...వుట్టి లక్ష్మే?' అడిగాడు ఖాన్.

'కాదురా... ఆ.... రాజ్యలక్ష్మి....'

'అంతేనా ఇంకా ఏమైనా ఉందా పేరుకి ముందు?' అతృతగా

# అనగనగా ఒక మంచి కథ...



అడిగాడు సింహం.

'ఇంకాస్తుందిరా...'

'ఏంటదీ.... ఊ, చెప్పరా...!' తొందర చేశాడు సింహం.

'ఒక్కక్షరం మాత్రమే... స్వ!' ఆనంద్ అనేసరికి ఉలిక్కిపడ్డాడు సింహం.

'చంపేశావ్‌రా వెధవా.... ఇన్నాళ్ళూ ఖాన్‌గాడికి ఆ అమ్మాయి గురించే చెప్తున్నారా... నీ దృష్టి ఆ అమ్మాయి వైపే వెళ్ళిందా... చచ్చేం! ఇక నీకు నేను రైవల్ అవ్వటం నాకే ముప్పు! సరే...ఏం చేస్తాం... లైన్ క్లియర్ చేసేస్తాలే నీకు' హతాశుడైన వాడిలా అన్నాడు సింహం నిస్పృహతో.

'ఊ సరేలే... అదలా వుంచి అసలు విషయాని కొద్దాం..హాల్లో యంగ్ ఫ్రెండ్స్! మనందరి పరిస్థితి ఇప్పుడొకేలాగుంది... అందరం కూడా మన మన ఫేవరెట్స్‌తో పరిచయం సంపాదించుకునే ప్రయత్నంలో ఉన్నాం... అందుకు మనకు అవకాశాలు ఎక్కడా కల్గటం లేదు....కనుక మనమీ విషయంపై బాగా ఆలోచించి, అసలు అమ్మాయిల పట్ల మనం ఎలా ప్రవర్తించాలి?... మనం వాళ్ళచేత ఎలా ఆకర్షింపబడాలి?... అన్న సమస్యల మీద మన మన అభిప్రాయాల్ని వెలిబుచ్చుదాం... వాటిలో అన్నిటికంటే మంచి అభిప్రాయాన్ని అనుసరించుట ద్వారా మన మన అదృష్టాల్ని తెలుసుకుందాం... ఏమంటారు?' అన్నాడు ఖాన్ అచ్చ తెలుగు ఉపన్యాస ధోరణిలో.

"మనం అమ్మాయిల 'ఫేవరిటిజమ్' పొందాలంటే మొట్ట మొదట వాళ్ళని ఏడిపించటం మానేయాలి. మరి బొత్తిగా మానేశామంటే, వాళ్ళకి మనమంటే ఎవరో అసలు తెలియక పోవచ్చు... అందుకని తమాషాగా తన పరువుపోకుండా, సభ్యతకి విరుద్ధం కాకుండా వాళ్ళకి నవ్వొచ్చేట్లు మాట్లాడాలి... ఉదాహరణకి చూడండి! మొన్నోసారి మన సింహంగాడు ఓ డజను మంది అమ్మాయిల ముందు తెగ "షైన"య్యి పోయాడు..." అన్నాడు ఖాన్.

# ఈ కథ వెనుక కథ :: 'అందేవ్ కథలు' : కథా సంపుటి



అందేవ్, నేను పియ్యూసీ నుంచి బీయస్సీ దాకా (1958-62) క్లాస్‌మేట్సుమి. సుమారైన పొడుగుతో, కొవ్వెక్కని వళ్ళుతో, ఇన్‌షర్ట్ చేసిన పాంటుతో, చెరగని చిరునవ్వుతో, తరగని చతురోక్తులతో, తనకి మాత్రమే ప్రత్యేకమనిపించే నడక - నడవడికతో, ఇరుపక్కల మిత్రబృందంతో - తొలిచూపులోనే ప్రత్యేకమనిపించాడతడు. సాటివారిలో కొందరికతడంటే ఆరాధన, కొందరికి అసూయ. నేనతణ్ణి అభిమానించేవాణ్ణి!

ప్రేమకీ, హాస్యానికీ వింత ముడిపెట్టి కథారచనలో నూత్న శకానికి శ్రీకారం చుట్టిన ముళ్ళపూడి వెంకటరమణ యువతరాన్ని ప్రభావితం చేస్తున్న రోజులవి. రచయితలంటే ఉన్న మోజు వేలంవెర్రి స్థాయికి చేరుకున్న ఆ రోజుల్లో - 1961 ఫిబ్రవరిలో (బీయస్సీ సెకండియర్) అందేవ్ కథ 'కొత్త పద్ధతి' ఆంధ్రపత్రికలో ప్రచురించబడ్డం కాలేజిలో అతణ్ణి హీరోని చేసింది. అదే సంవత్సరం మరో క్లాస్‌మేట్ పన్నాల సుబ్రహ్మణ్యభట్టు కథ ఆంధ్రప్రభలో ప్రచురించబడినా - ఈ కథ సంచలనం సృష్టించడానికి 'కొత్త పద్ధతి'లో అమ్మాయిల పాత్రలకి మా కాలేజి అమ్మాయిల పేర్లు వాడడమూ, ఓ అమ్మాయికున్న మారుపేరుని కూడా ప్రస్తావించాడమూ కారణం. దాంతో కొన్ని ఇబ్బందులు కూడా ఎదురైనా - కథలో అసభ్యత లేదు, ఎవర్నీ కించపర్చలేదు, మరో కాలేజిలో ఐతే వివాదార్హతే లేదనిపించే ఇతివృత్తం, కథనం. అందుకని వచ్చిన ఇబ్బందులు పాలపొంగులా చల్లారిపోయాయి. ఆ కథలో (అందేవ్ అనిపించే) హీరో ఆనంద్ తనకి లాంగ్వేజస్‌లో సెకండ్ క్లాస్ (అప్పట్లో అది అరుదైన ఫీట్) వచ్చిందనడం, ఆ తర్వాత జరిగిన పరీక్షల్లో అందేవ్ నిజంగానే - కాలేజిలో లాంగ్వేజస్‌లో సెకండ్ క్లాస్ తెచ్చుకున్న అతి కొద్దిమందిలో ఒకడు కావడం - అతడికి తనపై ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తుంది.

అతడు యూనివర్సిటీలో చేరేసరికి నేనూ కథకుడిగా ఎదుగుతున్నాను. అప్పుడూ మా మధ్య మాటలు అంతంతమాత్రమే. అందేవ్ 'కొత్త పద్ధతి' నేపథ్యం - నాచేత 'కృష్ణ రాయబారం' కథ వ్రాయించింది. క్లాస్‌మేట్ మీద కథ వ్రాసి ఇబ్బందికి గురై రాయబారానికి మిత్రుడి సాయం కోరిన ఓ రచయిత కథ అది. 'గురూగారూ! మీ కథ జయశ్రీలో చూసాను. నామీదలా ఉందే' అంటూ అతడు చెప్పేకనే నాకా కథ ప్రచురణ విషయం తెలిసింది.

నేను 'వసుంధర' కలంపేరు స్వీకరించేసరికి అతడు 'అందేవ్' అయ్యాడు.

ఇప్పటికీ సజీవశిల్పంలా నా కళ్ళ ముందు మెదిలే నా ప్రియమిత్రుడు చిన్న వయసులోనే 'అందని' గోపాలకృష్ణమూర్తి ఐపోతే - అతణ్ణి 'అందే' గోపాలకృష్ణమూర్తిగా సంపుటీకరించి పాఠకులచేత 'అందేవ్' అనిపించడానికి అతడి కుటుంబ సభ్యులందరూ పూనుకోవడం అభినందనీయం.

- ***జొన్నలగడ్డ రాజగోపాలరావు*** (వసుంధర)


"ఏవిట్రోయ్ ఆ షైనవ్వటం?" కొంచెం ఉత్సాహంగా అడిగాడు ప్రభాకరం.

'చూడు ఓ పాటుంది. జ్ఞాపక ముందా? ఆ వరుసలోనే మన సింహం అమ్మాయిల వెనకాల నడుస్తూ, పాడేసరికి ఆ చుట్టుప్రక్కలున్న డజనుమందమ్మాయిలూ... అబ్బబ్బ.... అమాంతం వెనక్కి తిరిగేసి... విరగబడి పొట్టచెక్కలయ్యేట్టు నవ్వేరనుకో...'

'బాగుంది... కానీ, అసలు సంగతే మిటో చెప్పు!' అన్నాడు సింహం తను "షైన"వ్వటం గురించి జనం చెప్పుకుంటుంటే ఇంకా "షైన"య్యిపోతూ.

'ఆ తర్వాత, ఈ పనులు – అంటే రోడ్లు కాయటం, జడలు

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*




# ఆదినారాయణ

> బలహీనుడి మైనస్ ఇంటూ బలవంతుడి మైనస్ - బలవంతుడికే ప్లస్సౌతుంది
>
> \- వసుంధర

## మురువాడ రాజేశ్వరరావు

"మీరు ఇండియనా?"

"అవును"

"గుజరాతీ?"

"కాదు. తెలుగు"

"తెలుగా! నేనూ తెలుగు వాడినే!" – అతని మొహం ఫ్లేష్ లైట్ లాగ వెలిగిపోయింది.

అంతవరకూ అమెరికాలో, గేస్ స్టేషన్‌లో తెలుగు వాడు పనిచెయ్యడం నేను చూడలేదు. డాక్టర్లూ, ఇంజనీర్లూ, కంప్యూటర్ లలో మొనగాళ్ళూ, లిక్కర్ స్టోర్ల ఓనర్లూ వగైరా చూసేను కాని, గేస్ స్టేషన్‌లో నేను చూసిన మొదటి తెలుగు వాడు ఈయనే....

"నలభై మూడు డాలర్ల డెబ్భై నాలుగు సెంట్లు" అన్నాడు.

అతనికి గేస్ స్టేషన్‌లో అనుభవం లేదని అప్పుడే తెలిసిపోయింది.

అనుభవం ఉన్న వాడైతే నలభై నాలుగు డాలర్ల దాకా ఆ మిగతా కొసరు నింపేస్తాడు.

"నీ పేరేంటి బాబూ?" అన్నాను.

"ఆడీ సార్" అన్నాడు నవ్వుతూ.

"ఆడీ ఏంటయ్యా, అసలు పేరేంటి?" అన్నాను.

"ఆదినారాయణ సార్. ఇక్కడంతా 'ఆడీ' అంటున్నారు"అన్నాడు చేటంతగా నవ్వుతూ.

ఆ గేస్ స్టేషను మా యింటికి దగ్గర. అందువల్ల ఎప్పుడూ అక్కడే గేస్ పోయించుకుంటాను.

వారం రోజుల తరువాత మళ్ళీ వెళ్ళేను.

పరిగెట్టుకుంటూ వచ్చేడు నన్ను చూడగానే, "నమస్కారం సార్" అంటూ. ఆ రోజు మామూలు కన్నా వేడిగా ఉంది. అతని మొహం నిండా చెమట్లు. చొక్కా తడిసింది.

"ఫిల్‌అప్ చెయ్యి" అన్నాను.

గేస్ స్టేషన్లో ఇంకే కార్లూ లేవు. ఆదినారాయణ కొంచెం బాతాఖానీకి దిగేడు.

గుంటూరు నించి వచ్చేడట. టూరిస్టు వీసా మీద వచ్చి వుండిపోయేడుట. అంటే, చట్టవిరుద్ధంగా ఈ దేశంలో ఉంటున్నాడన్నమాట.

గుంటూరులో టీచరుగా పనిచేసేవాడట. చాలా మంచి టీచరుట!

"పిల్లలకి నేనంటే చాలా యిష్టంగా ఉండేది సార్!" అన్నాడు గర్వంగా. క్లాసు పాఠాలే కాకుండా ఇంకా ఎంతో వినోదం, విజ్ఞానం పసిపిల్లలకి మిఠాయి పొట్లాల లాగ అందించేడుట. అలాగ చెప్తున్నప్పుడు అతని మొహంలో నిజంగా స్కూలు మాష్టారు కనిపించేరు. పిల్లల మీద వాత్సల్యం, తన ప్రతిభ గురించి గర్వం క్షుణ్ణంగా కనిపించేయా మొహంలో.

ఈ పని తనకి చేతకానిదనీ, తప్పనిసరి కనక చేస్తున్నాననీ కూడా అన్నాడు.

"అదేం ఖర్మ? తప్పనిసరేంటి? చట్టవిరుద్ధంగా ఇక్కడెందుకుండిపోయేవు?" అన్నాను.

"ఖర్మంటారేంటి సార్, అదృష్టం అనండి" అన్నాడు, చల్లగా నవ్వుతూ.

టాంక్ ఫిల్ అయిపోయింది.

"నలభై డాలర్ల ముప్పై రెండు సెంట్లు" అయిందన్నాడు.

ఇంకా నేర్చుకోలేదన్న మాట, అని, నవ్వుకున్నాను. ఆదినారాయణ మంచివాడు. అతనికి మంచి జరిగినా బాగుణ్ణు అనుకున్నాను.

❖ ❖ ❖

ఆ తరువాత చాలాసార్లు అతనితో కబుర్లు సాగేయి.

గుంటూరులో భార్య, ఒక కొడుకూ, ఒక కూతురూ ఉన్నారట. కొడుకు పదేళ్ళ వాడు, కూతురు ఎనిమిదేళ్ళదే.

ఇద్దరూ స్కూల్లో చదువుకుంటున్నారట. భార్య ఫేక్టరీలో క్లర్కుగా పనిచేస్తుందిట.

పిల్లలిద్దరూ చాలా తెలివైన వాళ్ళట.

"వాళ్ళమ్మనే పోలేరు సార్!" అన్నాడు భార్యని ప్రేమగా తలుచుకుంటూ.

"నా పాపకి ఒక విషయంలో మాత్రం నా పోలికొచ్చింది సార్. బాగా పాడుతుంది" అన్నాడు.


'నువ్వు బాగి పాడతావా? నాకు పాటలంటే యిష్టం. పాడతావా?' అనాలనుకున్నాను.

గేస్ స్టేషన్‌లో పాటలేంటి?

❖ ❖ ❖

ఎవరో సలహా యిచ్చేరట.

అమెరికా వెళ్ళి డాలర్లలో సంపాదించి,



అది ఇండియాలో రూపాయల్లో దాచుకుంటే చాలా డబ్బు చేసుకోవచ్చు.

ఎలాగోలాగ అమెరికా వెళ్ళిపోతే చాలు. ఆ తరువాత అన్నీ అవే సానుకూలం అయిపోతాయి.

సలహా ఇచ్చిన మనిషే, పది వేల రూపాయల కమీషన్ తీసుకుని, టూరిస్ట్ వీసా కూడా తెప్పించేడట.

"మరి నీ భార్యకి ఇదంతా ఇష్టమేనా?" అన్నాను.

"నా భార్య కసలు యిష్టం లేదు సార్. బ్రతిమిలాడింది. నా భార్యకి నేనంటే చాలా యిష్టం సార్. కాని, అన్నీ ఆలోచించేకే, నా కుటుంబం భవిష్యత్తు కోసం ఈ నిర్ణయం తీసుకున్నాను. వచ్చేముందూ, వస్తున్నప్పుడూ నాకు చాలా భయం వేసింది సార్. ఈ ఓనరు చాలా మంచివాడు. ఆయనతో

(మిగతా భాగం పత్రికలో చదవండి)

## మూడు ప్రశ్నలు ఒకే సమాధానం



**191**

**ముగింపు తేది : 10-11-2008**

కూర్పరి :
**ఆరణి యమునాబాయి**
(విజయనగరం)

1. ఒకప్పటి ప్రఖ్యాత హాస్యనటుడి ఇంటిపేరు???
2. శ్రీకృష్ణుని అలంకారంలో ముఖ్యమైనది???
3. టి.వి.లో మంచి సీరియల్‌గా వచ్చింది???

**పై మూడు ప్రశ్నలకి కలిపి ఒకే సమాధానం రాసి పంపండి. కూపను జతచేయడం మరువకండి!!!**

<u>188వ సంచికలోని ప్రశ్నలు:</u>

1. రాజదర్బారు....???
2. దూరాన్ని కిలోమీటర్లలో...???
3. దేవుని పూజించు....!??

సమాధానం : కొలువు

<u>**విజేతలు :**</u> డా. గోపు లింగారెడ్డి (కరీంనగర్), ఆర్. ఇంద్రావతి (విజయవాడ)

<u>**విజేతలు కాని విజేతలు :**</u> కె.వి. రత్నం (సికింద్రాబాద్), పొన్నపల్లి రామకృష్ణారావు (నరసాపురం), డా. కొండపల్లి రామారావు (ఖమ్మం), ద్రోణంరాజు కీర్తన (సికింద్రాబాద్), నేమాన సుభాష్ చంద్రబోస్ (శ్రీకాకుళం), ఎం. నిర్మల (విజయవాడ), నడవ ఆశీర్వాదం (బంటుమిల్లి), కె.వి.జె. దాసు(సికింద్రాబాద్), ఎ.గోపీనాథరావు (విజయనగరం), కె. శాలినీరావు (ముంబై), కె.వి. దుర్గామోహనరావు (హైదరాబాద్), డా.చెన్నయ్య లాలం (నెల్లూరు), కోడిహళ్లి మురళీమోహన్(హైదరాబాద్),సి. రాజ్యలక్ష్మి (హైదరాబాద్), రామరాజు లక్ష్మీనారాయణ (గుంటూరు), అల్లంరాజు లక్ష్మి (థానే), తలారి నాగేంద్ర (సికింద్రాబాద్), ఎం.ఎస్.ఎన్.రావు (ఢిల్లీ), డా. సామంచి ప్రభాకరరావు (విజయనగరం), వై. నారాయణమూర్తి (నరసాపురం), కె.వేం. విజయలక్ష్మి (బెంగుళూరు),పాలెపు బుచ్చిరాజు (బరోడా), బి. సీతాకుమారి (హైదరాబాద్), వి.సావిత్రీదేవి (హైదరాబాద్), కణుగుల వేంకటరావు (శ్రీకాకుళం), నారాయణ చైతన్య (ఉచ్చిలి), వల్లూరి సావిత్రీదేవి (హైదరాబాద్), ఎ.సత్యవతి (భీమవరం), వల్లభజోస్యుల జలజ (విజయవాడ), బెడదకోట పద్మావతి (సికింద్రాబాద్), బి.ఎస్.ఆర్. భాస్కరరావు (హైదరాబాద్), మంథా సుబ్రహ్మణ్యం (హైదరాబాద్), బి. మదాలస (బెంగుళూరు), సి. నిర్మల (తిరుపతి), తాండ్యాల రామచందర్ (చెన్నూరు), పి.బి.సీతాదేవి (నరసాపురం), బుద్ధవరపు జానకీదేవి, రాజారావు (విశాఖ), ఆమంచి శ్రీధర్ (రాజోలు), ఓరుగంటి మురళీధర్ (కర్నూలు), ఎం.ఎన్.వి.కె. రాజు (పుణే),ఎం.వి.రమణారావు (శ్రీకాకుళం), ధూర్జటి లలితకుమారి (హైదరాబాద్), యు.యు.యు. (ఎమ్మిగనూరు),పి.వి. రామారావు (ఖమ్మం), కె.యన్.స్వామి (భువనేశ్వర్), భాగవతుల రామారావు (చిత్తరంజన్), వి.ఎ.కె. రంగారావు (చెన్నై), మండ వెంకట భ్రమరాంబ (విశాఖ), ములుగు కమలాకాంత్ (నూజివీడు), అద్దంకి చలపతిరావు (జేగురుపాడు),కె.వి. ప్రసాద్ (హృషికేష్), ఎస్.జానకీ సుబ్రహ్మణ్యం (హైదరాబాద్), డా.ఎన్. శాంతమ్మ(కర్నూలు), తాతిరాజు జగన్ (బరంపురం), దాసరి వెంకటరమణ (హైదరాబాద్)

**అందరికీ అభినందనలు!**

